క్లుప్తంగా

గ్రేవియార్డ్‌కు మరమ్మతులు చేపట్టండి



పరిశీలిస్తున్న కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్

కాచిగూడ: బర్కత్‌పుర కాశిరాంజీరా, ఇందిరా నగర్ మెయిన్ రోడ్డు వద్ద ఉన్న ముస్లిం మైనారిటీల గ్రేవియార్డుకు మరమ్మతులు వెంటనే చేపట్టాలని కాచిగూడ కార్పొరేటర్ ఉమారమేష్ అధికారులను కోరారు. గోడ పునాదులు తొలగి ప్రమాదకరంగా మారాయన్నారు. జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బందితో కలిసి ఆమె శనివారం యార్డును పరిశీలించారు. జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ రాము, బీజేపీ నేతలు కన్నెరమేష్ యాదవ్, బీమ్‌రాజ్, సంతోష్, నాగరాజు, వెంకటేష్, రవియాదవ్, సూరి, దినేష్ తదితరులున్నారు.

డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభం



డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

అంబర్‌పేట: నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. శనివారం అంబర్‌పేట డివిజన్ ఓవైసీనగర్‌లో రూ.9 లక్షలతో నిర్మించే డ్రైనేజీ పైప్‌లైన్ పనులను కార్పొరేటర్ విజయ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు పెద్ద ఎత్తున అభివృద్ధి చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సిద్ధార్థ ముదిరాజ్, సతీష్, ప్రవీణ్, అతిక్, జలమండలి అధికారులు, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

నాలా పనుల పరిశీలన



నాలా పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: నల్లకుంట కూరగాయల మార్కెట్ సమీపంలో జరుగుతున్న నాలా పనులను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌లు పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాంనగర్ కార్పొరేటర్ రవిచారి, నల్లకుంట కార్పొరేటర్ అమృత, స్థానిక నాయకులు రితేష్‌కుమార్, వీరయ్య, వేణు, వేణుమాధవ్, జీహెచ్ఎంసీ అధికారుల కిషన్, శ్రీనివాస్, వీరరాజు, సువర్ణ, దివ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సాహితీ పురస్కారాల ప్రదానం



సుందరయ్యవిజ్ఞానకేంద్రం: గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్, శంకరం వేదిక సంయుక్త ఆధ్వర్యంలో గిడుగు 83వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారిని ఘనంగా సత్కరించారు. డాక్టర్ కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ రాధారాణి, బీసీ కమీషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్, ఫౌండేషన్ అధ్యక్షురాలు కాంతికృష్ణ, శంకరం వేదిక అధ్యక్షురాలు ధనలక్ష్మీ, తెలంగాణ అధికార భాషా సంఘం అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి, ప్రముఖ నిర్మాత రామసత్యనారాయణ పాల్గొన్నారు.

అన్నదానం

చిక్కడపల్లి: పేదలకు అన్నదానం చేయడం ఎంతో ఉత్తమమైందని చిక్కడపల్లి ఆర్య వైశ్యసంఘం అధ్యక్షుడు సింగారపు రమేష్‌గుప్తా అన్నారు. శనివారం వివేక్‌నగర్ ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. నరసింహారావు, సురేందర్ గుప్తా, సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, ప్రాజెక్ట్ చైర్మన్ రవీందర్, బాలకుమార్, శ్రీనివాస్, బాలచందర్, శ్రీనివాస్, కేవీవీ ప్రసాద్, కె.యాదగిరి, రవిశంకర్, సీహెచ్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పైప్‌లైన్ ఆధునీకరణకు చర్యలు



డీజీఎం కార్యాలయంలో అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే ముఠాగోపాల్ తదితరులు

- రూ. 18 లక్షల నిధులను మంజూరు చేయాలని ప్రతిపాదనలు
- అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచన

కవాడిగూడ: బండమైసమ్మనగర్‌లో కలుషిత నీటి, లోప్రెషర్ నీటి సమస్య పరిష్కారానికి రూ.18 లక్షలతో తాగునీటి పైప్‌లైన్ ఆధునీకరణకు యుద్ధ ప్రాతిపాదికన చర్యలు తీసుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ వాటర్‌వర్క్స్ అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ ఆధునీకరణ, రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ప్రత్యేక బడ్జెట్ కింద నిధులు మంజూరు చేయించి జనాభాకు అనుగుణంగా వీటిని ఆధునీకరించారు. డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనుల కోసం బస్తీలోని అన్ని రోడ్లను తవ్వి వదిలేయడంతో రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోయారు.

- తాగునీటి పైప్‌లైన్ పనులను ఏర్పాటు చేసి రోడ్డు పనులను చేపట్టాలని స్థానికులు ఎమ్మెల్యేను కోరడంతో శనివారం ఆయన బోట్స్ క్లబ్ వాటర్ వర్క్స్ డీజీఎం కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో వాటర్‌వర్క్స్, నారాయణగూడ జనరల్ మేనేజర్ రామకృష్ణ, డీజీఎం కార్తికరెడ్డి, మేనేజర్ శ్రీధర్, మున్సిపల్ డీఈ సన్నీ, ఏఈ సుభాష్‌లతో సమావేశం నిర్వహించి ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కవాడిగూడ మజీద్ గల్లీ, కుమ్మరి బస్తీ సమీపంలోని బస్తీల్లో నెలకొన్న సమస్యలపై స్థానికుల విజ్ఞప్తి మేరకు అధికారులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించి స్థానిక సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వీధిలైట్లు, తాగునీటి సమస్య, రోడ్ల నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరారు. బీఆర్ఎస్ నగర యువజన విభాగం నాయకులు ముఠా జైసింహ, బండమైసమ్మనగర్ బస్తీ నేతలు వెంకటరమణ, రాములు, మహేష్, సంతోష్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వ్యామ్‌సుందర్, ప్రధాన కార్యదర్శి ఎన్‌డీ సాయికృష్ణ, నాయకులు రమేష్, రాములు, శ్రీనివాస్‌యాదవ్, రాంచందర్, రాజేష్, హరి, రవియాదవ్, మధు, ప్రసాద్, మాధవి, మంజుల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గోసంతతి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్

కాచిగూడ: దేశంలో గోసంతతి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం కాచిగూడలో జరిగిన కార్యక్రమంలో కేంద్రమంత్రిని కలిసి గోవుల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఆనిమల్ వెల్ఫేర్ బోర్డు ఆఫ్ ఇండియా కొమరంభీమ్ జిల్లా కేర్ టేకర్‌గా దుర్గం రోజా నియమితులైన సందర్భంగా కేంద్రమంత్రిని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.



ఎల్‌ఓసీని అందజేస్తున్న దృశ్యం

ఎల్‌ఓసీ అందజేత..

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్‌కు చెందిన బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి (వక్ఫ్‌బోర్డు) ఎండీ మహమూద్‌కు సీఎంఆర్ఎఫ్ పథకం కింద ఎల్‌ఓసీ (లోన్ ఆన్ క్రెడిట్) మంజూరైంది. శస్త్ర చికిత్స నిమిత్తం మంజూరైన ఎల్‌ఓసీ లేఖను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అందజేశారు. నగర బీజేవైఎం మాజీ అధ్యక్షుడు వినయ్‌కుమార్ గాంధీనగర్ బీజేపీ అధ్యక్షుడు రత్నసాయిచంద్ తదితరులున్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత



అంబర్‌పేట: దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ చేస్తుందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. వరుస ఉద్యోగ ప్రకటనతో నిరుద్యోగులకు ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోందన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిరుద్యోగ యువతకు ఆయన ఉచితంగా స్టడీమెటీరియల్‌ను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉద్యోగ ప్రకటనలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. ఉస్మానియా జేఏసీ నాయకులు రాజేష్, జీనియస్ పబ్లికేషన్ డైరెక్టర్ రఘు, దీపికా, పలువురు బీఆర్ఎస్ నేతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

నివారణ చర్యలు

చిక్కడపల్లి: బొంతపురుగుల సమస్య నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్ అన్నారు. డివిజన్‌లోని టీఆర్‌టీ క్వార్టర్స్ పోచమ్మ దేవాలయ ప్రాంగణంలోని పెద్ద చెట్టు ఆకులు రాలి చెట్టుపై బొంతపురుగులు ఏర్పడి పరిసర ఇళ్లల్లోకి వస్తున్నాయని బస్తీవాసుల ఫిర్యాదుతో స్పందించిన కార్పొరేటర్ నివారణ చర్యలను చేయించారు. సమస్య ఏదైనా కార్పొరేటర్ కార్యాలయం 7799819991 నంబరును సంప్రదించాలని కోరారు. బీజేపీ నగర నాయకులు వినయ్‌కుమార్, లక్ష్మణ్‌యాదవ్, స్థానిక బస్తీ వాసులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం




ముషీరాబాద్: సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పీడీఎస్‌యూ పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. పీడీఎస్‌యూ ఏర్పడిన 1972 నుంచి నేటి వరకు వివిధ దశల్లో పీడీఎస్‌కు నాయకత్వం వహించిన, వివిధ స్థాయిల్లో పనిచేసిన ఆనాటి పూర్వ విద్యార్థులు, కార్యకర్తలు వివిధ జిల్లాల నుంచి తరలి రావడంతో సుందరయ్యవిజ్ఞానకేంద్రం కిక్కిరిసి పోయింది. సభకు అధ్యక్ష వర్గంగా గురువారెడ్డి, కొండా నాగేశ్వర్, ధనుంజయ్, గీతారామస్వామి, ప్రొఫెసర్ లక్ష్మిలు వ్యవహరించారు. సభ ప్రారంభంలో కమిటీ సభ్యులు రఘునందన్ ఆహ్వానం పలకగా ప్రొఫెసర్ వినయ్‌బాబు అమరుల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అమరవీరులను స్మరిస్తూ సభను రెండు నిమిషాల పాటు మౌనం వహించింది. అనంతరం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ప్రారంభించారు.

- వర్తమాన రాజకీయాలు, ప్రగతిశీల శక్తుల కర్తవ్యాలు అనే అంశంపై కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ మాట్లాడారు.
- జార్జిరెడ్డి, చంద్రశేఖరప్రసాద్, శ్రీపాద శ్రీహరి తదితర నాయకుల సహచర మిత్రులు సత్యనారాయణ, పీడీఎస్‌యూ మొదటి రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్‌రావు, డాక్టర్‌రంగారెడ్డి, శ్యామ్‌ప్రసాద్ రెడ్డి, శంకర్, ప్రదీప్, మాధవరావు, శంకర్, ప్రొఫెసర్ లక్ష్మి తదితరులు ప్రసంగించారు.
- పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకత్వాల్లో పనిచేసి ప్రస్తుతం వివిధ రాజకీయ పార్టీలకు నాయకత్వం వహిస్తున్న ప్రసాద్, వెంకటేశ్వర్లు, అమర్, పోటురంగారావు తదితరులు సందేశాన్ని అందించారు. అరుణోదయ సాంస్కృతిక సంస్థ నేతలు విమలక్క, నాగన్న, కృష్ణ, వేణుల ఆధ్వర్యంలో పీడీఎస్‌యూ ఉద్యమంలో అమరులైన విద్యార్థి అమరవీరులను స్మరిస్తూ విప్లవ గీతాలను ఆలపించారు.

ప్రగతిశీల శక్తులు ఏకం కావాలి..

ఉస్మానియా యూనివర్సిటీలో పీడీఎస్‌యూ నానాటికి చీలికలు, పేలికలవుతూ బలహీనపడుతోందన్నారు. ప్రగతిశీల శక్తులు ఐక్యం కావాల్సిన అవసరం ఉందని సభకు హాజరైన పూర్వ విద్యార్థులు అభిప్రాయపడ్డారు.

యువతి అదృశ్యం



మౌనిక (ఫైల్)

నల్లకుంట: విధులకు వెళ్లిన ఓ యువతి అదృశ్యమైన ఘటన నల్లకుంట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఏఎస్సై రమాదేవి తెలిపిన వివరాల ప్రకారం .. గాజుల రాజేందర్, సరోజ దంపతులు కుమారుడు, కుమార్తెతో కలిసి నల్లకుంట బాలాజీనగర్ ఠాకూర్ రెసిడెన్సీలో నివసిస్తున్నారు. ఓ జువెలరీ షాప్‌లో పనిచేస్తున్న కుమార్తె మౌనిక (24) ఈనెల ఉదయం 10.30 గంటలకు విధుల్లోకి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు స్నేహితులు, బంధువుల వద్ద విచారించినా ఆచూకీ లభించలేదు. దీంతో యువతి తల్లి శనివారం నల్లకుంట పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన కుమార్తె కిశోర్ అనే వ్యక్తిని ప్రేమించిందని కుమార్తె అదృశ్యం వెనుక అతడే కారణమై ఉండొచ్చని ఆమె అనుమానం వ్యక్తం చేస్తోంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆయుష్మాన్ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



దరఖాస్తులను అందజేస్తున్న కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ తదితరులు

కవాడిగూడ: నిరుపేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్‌ను ప్రవేశపెట్టిందని ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ సూచించారు. శనివారం కవాడిగూడ డివిజన్‌లోని వినాయకనగర్, దోమలగూడ మున్సిపల్ క్వార్టర్స్‌లలో నిరుపేద ప్రజలకు ఆయుష్మాన్ భారత్ పథకం దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రచనశ్రీ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు వెంకటేష్, పరిమళ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు మహేందర్‌బాబు, ప్రభాకర్‌గంగపుత్ర, పరశురాం, గద్దె శ్రీనివాస్, దిలీప్‌యాదవ్, అనిల్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఐఆర్‌సీఎస్ శాశ్వత సభ్యురాలిగా ఫాతిమా నిక్కత్



నియామక పత్రాన్ని అందజేస్తున్న ఐఆర్‌సీఆర్ జిల్లా చైర్మన్ భీమ్‌రెడ్డి

నల్లకుంట: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) హైదరాబాద్ శాఖ శాశ్వత సభ్యురాలిగా ఫాతిమా నిక్కత్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఐఆర్‌సీఎస్ కార్యాలయంలో సొసైటీ హైదరాబాద్ జిల్లా చైర్మన్ భీమ్‌రెడ్డి ఆమెకు నియామకపత్రాన్ని అందజేశారు. ప్రధాని టీబీ ముక్త్ భారత్ అభియాన్ పథకం అమలులో భాగంగా ఐఆర్‌సీఎస్ ఆధ్వర్యంలో మురికి వాడల్లో వివిధ సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ముఖ్యంగా టీబీ రహిత సమాజం కోసం మురికి వాడల్లో ప్రజలకు టీబీపై అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో గుర్తించిన టీబీ రోగులకు నెలకు సరిపడే పోషకాహారం, మందులతో కూడిన కిట్లు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. సమావేశంలో ఐఆర్‌సీఎస్ హైదరాబాద్ జిల్లా మీడియా ఇన్‌చార్జ్ ఐజాక్‌రాజ్ పాల్గొన్నారు.

పీహెచ్‌డీ కటాఫ్ మార్కులు తగ్గించండి

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పీహెచ్‌డీ ప్రవేశాలకు కటాఫ్ మార్కులను తగ్గించాలని వీసీ ప్రొ. రవిందర్‌కు శనివారం వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఎస్‌టీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు భైరు నాగరాజుగౌడ్ మాట్లాడుతూ గతంలో మాదిరి బీసీ విద్యార్థులకు 20, ఓసీలకు 25, ఎస్సీ, ఎస్టీలకు అర్హత మార్కులు లేకుండా పీహెచ్‌డీ ప్రవేశాలు కల్పించాలన్నారు. అర్హత మార్కులను పెంచడం వలన వివిధ సబ్జెక్టుల్లో అనేక సీట్లు మిగులుతున్నాయని పేర్కొన్నారు. కటాఫ్ మార్కులను తగ్గించకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

పీహెచ్‌డీలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను పాటించండి

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పీహెచ్‌డీ ప్రవేశాలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వర్తింపచేయాలని విద్యార్థి నాయకులు వీసీ, రిజిస్ట్రార్‌కు వినతి పత్రం సమర్పించారు. పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష ఫలితాలలో ఇతర రిజర్వేషన్ విద్యార్థులకు మాదిరి ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు అర్హత మార్కులలో రిజర్వేషన్లను వర్తింపచేయాలన్నారు.

అంతర్గత రోడ్ల అభివృద్ధిపై ఫోకస్

మలక్‌పేట: అంతర్గత రోడ్ల అభివృద్ధి... అవసరమైన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామని మూసారంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి అన్నారు. సలీంనగర్ ప్రమీలా అపార్ట్‌మెంట్‌లైన్‌లో రూ. 5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులు శనివారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ... కాలనీల్లో అధ్వానంగా మారిన అంతర్గత రోడ్లు అందంగా తీర్చిదిద్దుతామన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన



కార్యక్రమంలో విద్యార్థులతో ఏసీపీ శంకర్‌రాజు



అంబేద్కర్ కళాశాలలో..

అంబర్‌పేట: ట్రాఫిక్‌పై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండడం అవసరమని బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఏసీపీ శంకర్‌రాజు అన్నారు. మైనార్టీ తీరని విద్యార్థులు డ్రైవింగ్ చేయడం వల్ల ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం మిగులుతోందన్నారు. శనివారం డీడీకాలనీ బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకుంటే వారి తల్లిదండ్రులకు నిబంధనల పట్ల అప్రమత్తం, జాగ్రత్తలు చెప్పే అవకాశం ఉంటుందన్నారు. ప్రిన్సిపాల్ గీతాంజలి, ఉపాధ్యాయులు, ట్రాఫిక్ సిబ్బంది పద్మావతి, కృష్ణ, అబ్దుల్‌మాజీద్‌ఖాన్, చిరంజీవి పాల్గొన్నారు.

అంబేద్కర్ కళాశాలలో..

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: గ్రేటర్ హైదరాబాద్‌లో 1.6 కోట్ల జనాభా ఉండగా.. మొత్తం 79.88 లక్షల వాహనాలు ఉన్నాయని తెలిపారు. సుమారు 1200ల వాహనాలు రోజూ రిజిస్ట్రేషన్ అవుతున్నాయన్నారు. 75 శాతం ప్రమాదాలు మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయన్నారు. దేశంలో గంటకు 18 మంది ప్రమాదాల్లో చనిపోతున్నారన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం చట్టరీత్యా నేరమని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధర, ఎస్సై సుబ్బారావు, అబ్దుల్ మజీద్‌ఖాన్, చిరంజీవి, కళాశాల సిబ్బంది రత్న తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రస్వామి కల్యాణ మహోత్సవాలు



కాచిగూడ: భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కల్యాణ మహోత్సవ వేడుకలు మున్నూరుకాపుభవన్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం మహబూబాబాద్ జిల్లా కురవి గ్రామంలో వెలసిన భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి ఉత్సవమూర్తులను అధికారులు, ఆలయ అర్చకులు కాచిగూడలోని కల్యాణ మండపానికి తీసుకొచ్చారు.

నేడు స్వామివారి కల్యాణం..

- ఆదివారం ఉదయం 7 గంటలకు మహాపూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయని సేవా సమితి అధ్యక్షుడు షాబాద్ వెంకటేశం, ప్రధానకార్యదర్శి వినోద్‌కుమార్ తెలిపారు. ఉదయం 10:30 గంటలకు శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి దివ్య కల్యాణం మహోత్సవం ఉంటుందని ప్రకటించారు. సాయంత్రం 5:30 గంటలకు శోభాయాత్ర ఉంటుందన్నారు.

ధర్మకర్తల మండలి చైర్మన్ రామునాయక్, కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ, పండితులు, అర్చకులు బాలకృష్ణ, శ్రీకాంతాచార్యులు, శ్రీనివాసులు, అనిల్‌కుమార్, శివకిరణ్‌శర్మ, తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు, వినోద్‌కుమార్, సుభాష్, కరుణ తదితరులున్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



సదస్సులో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌యాదవ్

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: యాదవ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో యాదవ మహిళా న్యాయవాదులు, అధికారుల సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. మహిళలందరూ చదువుల్లో రాణించి సాంకేతికతను ఉపయోగించుకుంటూ ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. నేటి మహిళలు రేపటి తరాలకు మార్గదర్శకంగా నిలవాలని సూచించారు. కోకాపేటలో నిర్మిస్తున్న యాదవ హాస్టల్‌ను యాదవ విద్యార్థులు పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు వినియోగించుకోవాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్టీఐ ప్రధాన కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లుయాదవ్, న్యాయవాది అమృతయాదవ్, వెంకట్‌యాదవ్, గాయత్రి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవీ, ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ రమేష్, రజినిప్రియ, మన్మోహన్, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీంద్రనాథ్, కన్స్యూమర్ ఫోరం సభ్యురాలు శ్యామల, ఓయూ లా కళాశాల ప్రిన్సిపాల్ రాధిక, యాదవ మహాసభ మహిళా అధ్యక్షురాలు సుజాత, సంధ్యారాణి తదితరులున్నారు.

ఆత్మ విశ్వాసానికి మార్షల్ ఆర్ట్స్



కాచిగూడ: శారీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు మార్షల్ ఆర్ట్స్ విద్య దోహదపడుతుందని రాజా బహదూర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అచ్యుతదేవి అన్నారు. జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఆర్‌బీవీఆర్ మహిళా కళాశాలలో నెలరోజుల పాటు నిర్వహించిన కరాటే శిక్షణ తరగతుల్లో శిక్షణ పొందిన విద్యార్థినులకు శనివారం సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతీ ఆడపిల్లకు ఆత్మరక్షణ కోసం కరాటే విద్య ఎంతో అవసరమని ఈ విద్య నేర్చుకున్న వారికి మనోధైర్యం ఎక్కువగా ఉంటుందన్నారు. చదువుతో పాటు ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన ఏదైనా ఓ క్రీడలో రాణించాలని సూచించారు. జీవీఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జీ.ఎస్.గోపాల్ రెడ్డి, సెల్ఫ్ డిఫెన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అమృతరెడ్డి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ చిత్ర తదితరులు పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతికి మరిన్ని పథకాలు ప్రవేశపెట్టాలి

లిబర్టీ: దళితుల అభ్యున్నతి కోసం మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని, దళిత బంధు పథకాన్ని కచ్చితంగా అమలు చేయాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్సీ అభివృద్ధి, సంక్షేమ శాఖ మంత్రికి తెలంగాణ దళిత బహుజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు వలిగొండ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. శనివారం మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. దయనీయ జీవితాలు గడుపుతున్న వారి జీవితాల్లో వెలుగు నింపేందుకు, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మరిన్ని పథకాలను ప్రవేశపెట్టాలని విన్నవించారు.